సాక్షి హనుమకొండ

ఆదివారం । 25 । మే । 2025



ఏడు కిలోమీటర్ల దూరంగా..

కాళేశ్వరం సరస్వతి పుష్కరాల సందర్భంగా శనివారం భక్తులు అధికంగా తరలివచ్చారు. సుమారు 7 కిలోమీటర్ల మేర నడుచుకుంటూ త్రివేణి సంగమానికి వెళ్లారు. - 8లో▸



నూతన డెయిరీ ఏర్పాటుకు కృషి

నూతన విజయ డెయిరీ ఏర్పాటుకు కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. - 8లో▸

వాతావరణం

గరిష్టం/కనిష్టం $33^0/25^0$

జిల్లాలో ఉదయం ఆకాశం మేఘావృతమై ఉంటుంది. మధ్యాహ్నం సమయంలో సాధారణ పరిస్థితి ఉంటుంది. రాత్రి సమయంలో అక్కడక్కడా చిరు జల్లులు పడే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ



విద్యారణ్యపురి: ఐదురోజులుగా హనుమకొండ జిల్లా భీమారంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం శనివారం సాయంత్రం ముగిసింది. ముగింపు సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా ఉంటూ తాము నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు బోధించినప్పుడే గుణాత్మకమైన మార్పు సాధించవచ్చని తెలిపారు. సమావేశంలో పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి, డీఈఓ డి.వాసంతి, ఏసీపీ సైదులు, కోఆర్డినేటర్లు శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట ట్రాఫిక్ సీఐ బదిలీ

హసన్‌పర్తి: కాజీపేట ట్రాఫిక్ సీఐ పి.నాగబాబు బదిలీ అయ్యారు. ఆయనను మణుగూరు సీఐగా నియమిస్తూ మల్టీజోన్–1 ఐజీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

'డ్రంకెన్ డ్రైవ్'లో 28 మందికి జైలు



హసన్‌పర్తి: గ్రేటర్ వరంగల్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 28 మందికి జైలు శిక్ష పడినట్లు సీపీ సన్‌ప్రీత్‌సింగ్ వెల్లడించారు. ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వారం రోజులపాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 387 కేసులు నమోదు కాగా, రూ.4.70 లక్షల జరిమానాలు చెల్లించారని తెలిపారు. కాజీపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 144 కేసులు నమోదు కాగా, 14 మందికి జైలు శిక్ష పడినట్లు వివరించారు. వాహనదారులు కోర్టులో రూ.2.20 లక్షల జరిమానా చెల్లించినట్లు పేర్కొన్నారు. వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 122 కేసులు నమోదు కాగా, 11 మందికి జైలు శిక్ష విధించారని, రూ.1.15 లక్షలు జరిమానా చెల్లించారని తెలిపారు. హనుమకొండ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 121 కేసులు నమోదు కాగా, ముగ్గురికి జైలు శిక్ష పడిందని, హనదారులు రూ.1.34 లక్షలు జరిమానా చెల్లించారని సీపీ వెల్లడించారు. తాగి తప్పిదాలు చేస్తే ఇతరుల ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, ఇలాంటి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కమిషనరేట్ పరిధి అన్ని మండలాల పోలీస్ స్టేషన్ పరిధిల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్లు వివరించారు.

జీపీఓ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

న్యూశాయంపేట: గ్రామపాలన అధికారి పరీక్షల నిర్వహణపై కలెక్టర్లతో సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం నిర్వహించే పరీక్షకు నోడల్ అధికారుల ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు జవాబుపత్రాలు, 9.20 గంటలకు ప్రశ్నపత్రాలు తరలించాలని పేర్కొన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ వరంగల్ ఇస్లామియా జూనియర్ కళాశాల కేంద్రంలో 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌ఓ విజయలక్ష్మి, ఏఓ విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

గీసుకొండ: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంటలో రూ.99.80 లక్షల నిధులతో ఏకశిల జంక్షన్ అభివృద్ధి, రూ.98 లక్షలతో అంబేడ్కర్ జంక్షన్ అభివృద్ధి, రూ.80 లక్షలతో అంబేడ్కర్ జంక్షన్ నుంచి రెడ్డిపాలెం క్రాస్‌రోడ్డు వరకు చేపట్టిన వరద కాల్వ (డ్రెయిన్) నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్‌లో మహిళల కోసం కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గొర్రెకుంటలో కొత్తగా మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు నిర్మించాలని గ్రామస్తులు కోరగా.. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. మేయర్ సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమురారెడ్డి, మాజీ సర్పంచ్ జన్ను రేణుక, నాయకులు దుపాకి సంతోశ్, కటకం సురేందర్, ఎలగొండ ప్రవీణ్, సంపత్, అధికారులు ఉన్నారు.

'అంతిమ' రాగం.. భావోద్వేగం!

ఆఖరి మజిలీలో బంధం, బంధుగణాన్ని కదిలిస్తున్న జానపదాలు

'తోడుగా మాతోడుండీ.. నీడగా మాతో నడిచి నువ్వెక్కాడెళ్లినావు కొమురయ్యా.. నీ జ్ఞాపకాలూ మరువామయ్యా కొమురయ్యా.. కొడుకు నెట్లా మరిసినావే కొమురయ్యా.. నీ బిడ్డనెట్లా మరిసినావే కొమురయ్యా.. బలగాన్నీ మరిసినావే కొమురయ్యా' అంటూ బలగం సినిమాలో పాడిన పాట అందరినీ కంటతడి పెట్టించిన విషయం తెలిసిందే. ఆఖరి మజిలీలో చనిపోయిన వ్యక్తితో కుటుంబానికి, బంధుగణానికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసే పాటలు పాడడం ఇప్పుడు ఓరుగల్లులో ఆనవాయితీగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లా డప్పు కళాకారుల రాగం.. భావోద్వేగాన్ని పలికిస్తోంది. అదే ఈవారం 'సాక్షి' ప్రత్యేకం!

– సాక్షి, వరంగల్



సంగెం మండలం కొత్తగూడలో ఇటీవల ఒకరి అంతిమ యాత్రలో పాట పాడుతున్న కళాకారుడు (ఫైల్)

ఇటీవల మారిన అంతిమ యాత్ర తీరు

- జ్ఞాపకాలు గుర్తు చేస్తూ కన్నీళ్లు పెట్టిస్తున్న పాటలు
- కట్టిపడేస్తున్న డప్పు కళాబృందాల ప్రదర్శన

ఇన్ని రోజులు కలిసి ఉండి.. ఒక్కసారిగా కుటుంబంలో ఒకరు దూరమైతే కుటుంబ సభ్యులు తట్టుకోలేరు. వారి జ్ఞాపకాలు వెంటాడతాయి. వారితో ఉన్న అనుబంధాలు మదిలో మెదులుతాయి. ఇన్నాళ్లూ అంతిమయాత్రలో డప్పుచప్పుళ్లు, అందుకు అనుగుణంగా స్టెప్పులు వేసేవారు. ఇప్పుడు డప్పుకళాకారుల నోటి నుంచి వస్తున్న బంధాలను పెనవేసే పాటలు భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. కుటుంబ పెద్ద మరణించినప్పుడు బలగం సినిమాలో పాడిన పాట, డప్పు కళాకారుల ప్రదర్శన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా ఏళ్ల కిందటి సంప్రదాయం. ఇప్పుడు మరింత ట్రెండీగా మారింది.

సండే స్పెషల్

డప్పుచప్పుళ్లు.. పాటలు

'నేనెళ్లి పోతున్నా దూరం.. మన ఇల్లు, నీ పిల్లలు పదిలం.. మన బంధు బలగం పదిలం.. అని పైనుంచి తన ఆత్మ ద్వారా సుశీలవ్వ మనకు చెబుతున్నది' అంటూ నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన డప్పు కళా బృందం వరంగల్‌జిల్లా అనంతారంలో పాడిన పాట ఆఖరి మజిలీకి వచ్చినవారందరినీ కంటతడి పెట్టించింది. ఇలా డప్పు కళాకారులు, జానపదులు పాడుతున్న పాటలు బంధాలను బలోపేతం చేస్తున్నాయి. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని చాటిచెబుతున్నాయి.

బలగం సినిమాకు ముందే...



భావోద్వేగానికి గురై కన్నీరు పెడుతున్న బంధువులు (ఫైల్)

15 ఏళ్ల క్రితమే చెన్నారావుపేట మండలం పాపయ్యపేట యాకన్న బృందం అంత్యక్రియల్లో పాటలు పాడడం ప్రారంభించింది. ఆతర్వాత నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన యాకాంబరం బృందం కూడా బంధుత్వ విలువలు తెలిసేలా పాటలు పాడడం మొదలు పెట్టింది. అయితే బలగం సినిమా విడుదలైన తర్వాత ఈ డప్పు కళా బృందాలకు ముఖ్యంగా పాటలు పాడే వారికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఎవరు మరణించినా.. అప్పటికప్పుడు వారి గుణగణాలు తెలుసుకుని పాటలు అల్లుతూ పాడుతూ కళాకారులు కన్నీళ్లు పెట్టిస్తున్నారు.

నా భర్త చనిపోయినప్పుడు ఇదే పాట పాడిన..



దుగ్గొండి: నా భర్త పస్తం మొగిలి చనిపోయినప్పుడు సైతం పుట్టెడు దుఃఖంలో ఉన్న నేను పాటతో ఆయనకు కన్నీటి నివాళి అర్పించాను. ఆయన నేర్పిన కళను ఆయన చివరి మజిలీకి చేరే వరకు వినిపించా.. నాతోటి కళాకారులు సైతం పాట పాడుతూ వచ్చారు. నేడు చావు సందర్భాల్లో పాటలు పాడే క్రమంలో చనిపోయిన వ్యక్తికి ఉన్న పేరు ప్రతిష్టలు, సేవా గుణం, బంధువులతో బంధుత్వం తెలుసుకుని కళాకారులు పాటతో కన్నీరు పెట్టిస్తున్నారు.

– పస్తం కొంరమ్మ, బలగం ఫేమ్, దుగ్గొండి

చాలా ఏళ్ల నుంచి పాడుతున్నాం..



చాలా ఏళ్ల నుంచి మేం 12 మంది సభ్యులతో డప్పు కళాబృందం ఏర్పాటు చేసుకున్నాం. మనిషి చనిపోయిన సమయంలో వారు తన కుటుంబసభ్యులకు బాధ్యతలు అప్పగిస్తూ ఏమనుకుంటున్నారనే మాటలతో అప్పటికప్పుడు పాటలు రాసుకుని పాడతాం. మా పాటలతో పెద్ద గొడవలు ఉన్న ఫ్యామిలీలు మారిన సందర్భాలూ ఉన్నాయి. చాలామంది మమ్మల్ని సంప్రదించి తమ కుటుంబీకుల ఆఖరి మజిలీలో పాటలు పాడాలని అడుగుతున్నారు.

– సొరపు యాకాంబరం, దీక్షకుంట, గ్రామ డప్పు కళాబృందం, నెక్కొండ

ఆదరణ పెరిగింది..



మాది చెన్నారావుపేట మండలం పాపయ్యపేట డప్పు కళా బృందం. 22మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని 14 ఏళ్ల క్రితమే ఏర్పాటు చేసుకున్నాం. ఓవైపు డప్పుచప్పుళ్లతో పాటు ఇంకోవైపు పాటలు పాడుతున్నాం. అయినా అప్పుడు పెద్దగా ఆదరణ ఉండేది కాదు.ఇటీవల చాలామంది మా పాటలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తుండడంతో మాకు గిరాకీ పెరిగింది.ఇందుకు అనుగుణంగానే సరికొత్త చరణాలతో అప్పటికప్పుడు పాటలురాస్తూ.. పాడుతూ బంధాలను మరింత బలోపేతం చేస్తున్నాం.

– అబ్బదాసి యాకన్న,డప్పు కళాకారుడు

మోగిన ఎన్నికల నగారా

- ముల్కనూరు సొసైటీలో 5 డైరెక్టర్ స్థానాలకు ఎలక్షన్ నోటిఫికేషన్
- జూన్ 27న పోలింగ్, ఫలితాలు



ముల్కనూరు సొసైటీలో షెడ్యూల్ వివరాలు వెల్లడిస్తున్న ఎన్నికల అధికారి కోదండరాములు

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్‌లో ఎన్నికల నగారా మోగింది. సొసైటీలో ఎప్పటిలాగే జరిగే 5 నియోజకవర్గ (డైరెక్టర్) స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ (నోటిఫికేషన్) ప్రకటనను శనివారం సహకార సంఘం ఎన్నికల అధికారి కె.కోదండరాములు విడుదల చేశారు. జూన్ 16న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ పత్రాల స్వీకరణ ఉంటుందని వెల్లడించారు. 17న నామినేషన్ల పరిశీలన, 18న ఉపసంహరణ అదే రోజు తుది జాబితా విడుదల, గుర్తుల కేటాయింపు ఉంటుందని తెలిపారు. జూన్ 27న ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు.. తర్వాత కౌంటింగ్, ఫలితాల వెల్లడి ప్రకటన ఉంటుందని చెప్పారు. (ఐదు నియోజకవర్గ డైరెక్టర్) స్థానాలు 1వ నియోజకవర్గంలో (జనరల్) 440 ఓట్లు. 2వ నియోజకవర్గంలో (ఎస్సీ) 461 ఓట్లు. 5వ నియోజవకవర్గంలో (జనరల్) 489 ఓట్లు. 9వ నియోజకవర్గంలో (జనరల్) 521ఓట్లు. 15వ నియోజకవర్గంలో (జరనల్ మహిళా) 539 ఓట్లు. మొత్తం ఓటర్లు 2,450 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నామినేషన్ ఫీజు, డిపాజిట్ ఓసీ– రూ.1,000, బీసీ–750, ఎస్సీ, ఎస్టీ–500 చెల్లించాలని ఎన్నికల అధికారి కోదండరాములు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నికల అధికారి రామ్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవీంద్ర పాల్గొన్నారు.



నదిలో దీపం వదులుతున్న భక్తులు

నదీ మాతకు నమస్కరిస్తున్న భక్తులు

పుష్కర స్నానం.. జన్మ పునీతం!



పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

కాళేశ్వర త్రివేణీ సంగమం.. పుష్కరాల పర్వం.. పుణ్యస్నానాలతో భక్తులు పునీతం.. సరస్వతీ పుష్కరాలకు జనం పోటెత్తారు. నదీ మాతకు నమస్కరించి ప్రత్యేక పూజలు చేశారు. వీకెండ్ కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పుణ్యస్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వరుణ్ణి దర్శించుకున్నారు. శనివారం రెండు లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



తియ్యని జ్ఞాపకం: ఎడ్లబండిలో సెల్ఫీ తీసుకుంటూ..

- వివరాలు, మరిన్ని ఫొటోలు 8లో▸

దేశంలో కులగణన ఆవశ్యకం

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

హన్మకొండ: దేశంలో కుల గణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. వరంగల్ యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి హనుమకొండ నక్కలగుట్టలోని హోటల్ హరిత కాకతీయలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సన్మాన సభ నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఆధిపత్య శక్తులు అనేక ఇబ్బందులకు గురి చేసినా.. ఎమ్మెల్సీ స్థాయి వరకు తాను ఎదిగానన్నారు. యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రతినిధి సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్, యాదవ ప్రతినిధులు అశోక్, శ్రీనివాస్, రవీందర్, సాయిచరణ్, గిరబోయిన రాజయ్య, కంచె కుమారస్వామి, మాదం రజనికుమార్, యాకయ్య, ప్రశాంత్, తిరుపతి, కిషోర్, సిద్దిరాజు, జక్కు రమేశ్, సంపత్, ముంత రాజయ్య, ఎడ్ల వేణు యాదవ్, సంపత్, మల్లయ్య, శంకర్‌రావు తదితరులున్నారు.



ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను గజమాలతో సన్మానిస్తున్న యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రతినిధులు

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి సహకరించాలి

- పరకాల ఆర్డీఓ నారాయణ

దామెర: గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులకు రైతులు సహకరించాలని పరకాల ఆర్డీఓ డాక్టర్ కె.నారాయణ అన్నారు. మండలంలోని ఊరుగొండకు చెందిన భూ నిర్వాసితులతో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రైతుల నుంచి అభ్యంతరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ.. భూములు కోల్పోతున్న రైతులు తమ భూమి పత్రాలను సమర్పించాలన్నారు. ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు సహకరించి జాతీయ రహదారి నిర్మాణానికి సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఎస్సై కొంక అశోక్, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

చేతకాకపోతే.. సెలవు పెట్టి వెళ్లిపోండి

ఎంజీఎం సూపరింటెండెంట్‌పై ఎమ్మెల్యే నాయిని ఆగ్రహం

- ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు..
- శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశం

ఎంజీఎం : 'ఎంజీఎం ఆస్పత్రి పేదలకు కన్నతల్లి వంటిది. ఇలాంటి ఆస్పత్రిలో పడకలపై కనీసం బెడ్‌షీట్‌లు లేవు. వైద్యులు డ్యూటీకి రారు.. శానిటేషన్ వ్యవస్థ అఉంది.. ఏం పనిచేస్తున్నారు.. సూపరింటెండెంట్‌గారు.. పాలన చేతకాకపోతే.. సెలవుపై వెళ్లిపోండి'అంటూ ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్‌పై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం 11.45 గంటల సమయంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి ఎంజీఎం ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అత్యవసర విభాగంలో కనీసం పడకలపై బెడ్‌షీట్లు లేకపోవడం, ఎమర్జెన్సీ ఎక్స్‌రే బెంచ్ తప్పుపట్టిపోవడం వంటి విషయాలను గమనించారు. అనంతరం రోగులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. చివరగా పిల్లల విభాగాన్ని సందర్శించి ఇక్కడి డ్యూటీ వైద్యుడు ఎక్కడ అని అడిగారు. వెంటనే సదరు వైద్యుడిని వార్డుకు రమ్మని సూపరింటెండెంట్ ఫోన్ చేయగా ఇక్కడ లేడు అని చెప్పడంతో ఎమ్మెల్యే ఒక్కసారిగా మండిపడ్డారు. చాంబర్‌నుంచి కదలకపోవడం వల్లనే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని మండిపడ్డారు. పనిచేస్తే మంచిగా చేయండి.. లేకపోతే సెలవు పెట్టి వెళ్లిపోండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఎమర్జెన్సీ ఎక్స్‌రే విభాగాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాయినిరాజేందర్‌రెడ్డి

అటవీ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సురేఖ

న్యూశాయంపేట: అటవీ ప్రాంతాల అభివృద్ధికి ఫారెస్ట్ ఉన్నతాధికారులు, డీఎఫ్‌ఓలు సహకరించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. పంచాయతీరాజ్, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో కలిసి పూర్వ వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులతో అటవీ సమస్యలపై శనివారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ డాక్టర్ సత్యశారద వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ అటవీ సంరక్షణ, గిరిజనుల అభివృద్ధి అనివార్యమన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలను ఇబ్బందులు పెట్టకుండా అధికారులు చూడాలని పేర్కొన్నారు. అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్‌నదీమ్, పీసీసీ ఎఫ్ డాక్టర్ సువర్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీసీఎఫ్, డీఎఫ్ ఓలు, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

నేడు 'సివిల్ సర్వీస్' ప్రిలిమినరీ పరీక్ష

- హనుమకొండ జిల్లాలో 10 సెంటర్ల ఏర్పాటు
- 4,141 మంది అభ్యర్థులు, రెండు సెషన్లలో పరీక్ష

విద్యారణ్యపురి/హసన్‌పర్తి: యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష – 2025 నిర్వహణకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం జరగనున్న ఈ పరీక్షకు హనుమకొండ జిల్లాలో 10 సెంటర్లను ఏర్పాటు చేయగా, రెండు సెషన్లలో 4,141 మంది అభ్యర్థులు రాయనున్నారు. 10 మంది సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్లుగా ముగ్గురు జిల్లాస్థాయి అధికారులు, 351మంది ఇన్విజిలేటర్లను నియమించారు. అదేవిధంగా లోకల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్లుగా 10మంది తహసీల్దార్లు విధులు నిర్వర్తించనున్నారు. ఉదయం 9–30 నుంచి 11–30గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2–30 నుంచి సాయంత్రం 4–30గంటల వరకు రెండో సెషన్ నిర్వహిస్తారు. అభ్యర్థులను ఉదయం 9గంటల తర్వాత, మధ్యాహ్నం 2గంటల తర్వాత అనుమతించబోరు. వాచ్‌లు, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. అడ్మిట్ కార్డుతోపాటు పెన్ను, పెన్సిల్ తెచ్చుకోవాలి. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఒక ఏఎన్ఎం, ఆశా కార్యకర్త అందుబాటులో ఉంటారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండొద్దని, ఆర్టీసీ బస్సు సర్వీసులు ఉదయం 7గంటల నుంచే ప్రారంభమయ్యేలా కలెక్టర్ ప్రావీణ్య ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించారు.

సెంటర్ల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలు : సీపీ యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షను పురస్కరించుకుని ఆదివారం వరంగల్ కమిషనరేట్ పోలీస్ పరిధిలో 163 బీఎన్ఎస్ఎస్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6నుంచి సాయంత్రం 5గంటల వరకు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. కేంద్రాల చుట్టూ 500 మీటర్ల దూరం వరకు గుంపులు గుంపులుగా ఉండరాదని, ఎలాంటి సమావేశాలు, ధర్నాలు, డీజేలతో ఊరేగింపులు నిర్వహించరాదని సూచించారు. పటిష్టమైన భద్రతతోపాటు నిరంతరం గస్తీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

వడదెబ్బతో మహిళ మృతి



రాధ (ఫైల్)

ఐనవోలు: మండలంలోని నందనం గ్రామానికి చెందిన ఉపాధి కూలీ దండిగ రాధ (49) శనివారం వడదెబ్బతో మృతి చెందింది. శుక్రవారం ఉదయం ఆమె ఉపాధి పనికి వెళ్లింది. ఈక్రమంలో వడదెబ్బతో తీవ్ర అస్వస్థతకు గురైంది. ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకుంది. శనివారం ఉదయం మరోసారి తీవ్ర అస్వస్థతకు గురికాగా.. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందింది.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఆత్మకూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ శిబిరానికి శనివారం హాజరై బడిబాటను పకడ్బందీగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండల కేంద్రంలో మహిళల కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు.

శివాజీ విగ్రహావిష్కరణకు ఆహ్వానం

మండలంలోని లింగమడుగుపల్లెలో శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుచ్చిరెడ్డి, పెండెం రాజు, ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాపురం రమేశ్, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, నాయకులు పరికిరాల వాసు, ఏరుకొండ రవీందర్‌గౌడ్, రేవూరి జయపాల్‌రెడ్డి, మాదాసి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

పుష్కర స్నానం.. జన్మ పునీతం



పుష్కరుడికి నీళ్లు వదులుతున్న కుటుంబీకులు



నవరత్న మాల హారతి ఇస్తున్న కాశీ పండితులు



నదీతీరంలో భక్తుల రద్దీ



పుష్కర స్నానం ఆచరించడానికి ఎడ్లబండ్లపై వస్తున్న భక్తజనం



బురద నుంచి నడిచి వస్తున్న భక్తులు

పుష్కర స్నానాలకు భారీగా భక్తజనం..

- 10వ రోజు రెండున్నర లక్షల మంది వరకు రాక
- కాశీపండితులతో నవరత్నమాల హారతి

భూపాలపల్లి/కాళేశ్వరం: జయశంకర్‌భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈనెల 15వ తేదీ నుంచి అంగరంగ వైభవంగా జరుగుతున్న సరస్వతీనది పుష్కరాలు పదో రోజుకు చేరుకున్నాయి. శనివారం ద్వాదశి సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. పుష్కర స్నానాలు ఆచరించి, నదీమాతకు పూజలు చేశారు. పిండప్రదాన పూజలు చేశారు. ముత్తయిదువులు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కాళేశ్వరాలయంలో శ్రీకాళేశ్వరముక్తీశ్వరుడిని దర్శించుకున్నారు. దీంతో భక్తులు క్యూలైన్‌లో బారులుదీరారు. రాత్రి వరకు భక్తులతో కాళేశ్వరాలయం రద్దీ నెలకొంది. శనివారం రెండున్నర లక్షల మంది భక్తులు పుష్కరిణిలో పుణ్యస్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు అంచనా.

మూడు దిక్కుల ట్రాఫిక్ జామ్..

మూడు రోజుల నుంచి వర్షం కురుస్తుడడంతో పార్కింగ్ స్థలాలు బురదమయంగా మారాయి. దీంతో తక్కువ విస్తీర్ణం గల పార్కింగ్ స్థలాల్లో వాహనాలు సరిపడా పట్టకపోవడంతో ట్రాఫిక్ నియంత్రణ కష్టంగా మారింది. ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో భక్తులు తరలిరావడంతో పోలీసులు అన్నారం క్రాస్ నుంచి వయా మద్దులపల్లి మీదుగా వన్ వే ఏర్పాటు చేసి వాహనాలు తరలించారు. దీంతో ఉదయం 12 నుంచి మధ్యాహ్నం వరకు ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. వాహనాలు మద్దులపల్లి సమీపంలోని బల్జాపూర్ శివారులో ఇసుక్వారీలో నిలిపారు. ఫలితంగా వాహనాదారులు కాలినడకన 7 కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ పుష్కరిణికి చేరుకున్నారు. తాగునీరు లేక పోలీసుల తీరుతో అసహనానికి గురయ్యారు. మంచిర్యాల వైపు నుంచి వచ్చే వాహనాలు అంతర్రాష్ట్ర వంతెన వద్ద నుంచి ట్రాఫిక్ జామ్ కొనసాగింది. మహదేవపూర్ నుంచి వచ్చే వాహనాలు మధ్యాహ్నం నుంచి వన్‌వే తీయడంతో టూ వే ద్వారా మళ్లీ తరలివచ్చాయి. భక్తులు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసులు సరైన ప్రణాళికలు చేపట్టకపోవడం భక్తులకు శాపంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



పుష్కరుడికి మొక్కుతున్న చిన్నారి

పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ..

అన్నారం నుంచి కాళేశ్వరం వరకు ట్రాఫిక్‌జామ్‌ను కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే సమీక్షించారు. పార్కింగ్ స్థలాలు, పుష్కరఘాట్, సరస్వతి ఘాట్ల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ఎస్పీ పార్కింగ్ స్థలాల వద్ద సమీక్షించి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.

పదో రోజు నవరత్నమాల హారతి..

సరస్వతిఘాట్ వద్ద శనివారం రాత్రి కాశీపండితులతో నవరత్నమాల హారతి ఘనంగా నిర్వహించారు. సరస్వతీమాత విగ్రహానికి నమస్కరించారు. ఏడుగురు పండితుల బృందం తొమ్మిది హారతులను ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలి వచ్చారు.



నదికి నమస్కరిస్తున్న భక్తులు



పుష్కరస్నానానికి వస్తున్న భక్తులు



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ



పుష్కరాలకు తమ చిన్నారులను ఎత్తుకుని వస్తున్న భక్తులు

రెడ్డి చికెన్ సెంటర్
Cell: 9989299661

డిగ్రీ ఇయర్‌వైజ్ పరీక్షల ఫలితాల వెల్లడి



ఫలితాలు విడుదల చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన డిగ్రీ కోర్సుల బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ కోర్సుల (ఇయర్‌వైజ్ బ్యాక్‌లాగ్స్) మొదటి, ద్వితీయ, ఫైనలియర్ పరీక్షల ఫలితాలను శనివారం వీసీ కె.ప్రతాప్‌రెడ్డి.. రిజిస్ట్రార్ వి.రామచంద్రంతో కలిసి విడుదల చేశారు. మొత్తం 1,832మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో1,370మంది (74.38శాతం)ఉత్తీర్ణత సాధించినట్లు పరీక్షల నియంత్రణాధికారి కె.రాజేందర్ తెలిపారు. ఈ ఫలితాలను కేయూ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.కాకతీయ.ఏసి.ఇన్‌లో చూడొచ్చని తెలిపారు. ఈ ఫలితాల విడుదల కార్యక్రమంలో అదనపు పరీక్షల నియంత్రణాధికారులు ఎం. తిరుమలాదేవి, పి. వెంకటయ్య, క్యాంప్ ఆఫీసర్ ఎస్. సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ పట్టాలకు అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

కేయూ క్యాంపస్: కేయూ 23వ స్నాతకోత్సవం జూలై 7వ తేదీన నిర్వహించనున్నారు. పీహెచ్‌డీ పొందిన అభ్యర్థులు స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టాలు పొందాలనుకునే వారు రూ. వెయ్యి చొప్పున యూనివర్సిటీకి ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.కేయూఆన్‌లైన్.కో.ఇన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్ శనివారం తెలిపారు. కేయూలో 2020 జనవరి 1 నుంచి 2025 మే 31వరకు పీహెచ్‌డీ పొందిన అభ్యర్థులు 573 మంది ఉన్నారు. ఆర్ట్స్, సోషల్ సైన్స్, సైన్స్, కామర్స్‌అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఫార్మసీ, 'లా', ఇంజనీరింగ్ కోర్సుల్లో పీహెచ్‌డీ పూర్తిచేసిన అభ్యర్థులు పట్టాలు పొందేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కాగా,2016, 2017, 2018, 2019, 2020, 2021 సంవత్సరాల్లో వివిధ కోర్సుల్లో గోల్డ్‌మెడల్స్ సాధించిన 564 మందికి కూడా స్నాతకోత్సవంలో గోల్డ్‌మెడల్స్ ప్రదానం చేస్తారన్నారు.

WANTED
Invites Applications for the post of
PRINCIPAL
INDUSTRIAL TRAINING INSTITUTE (I.T.I)
Employment : Full-Time / Contractual
• Degree or Diploma in Engineering / Technology with minimum 8 years in technical/vocational education and administration.
• Age : 38 and above
• Prior role as Vice Principal, Sr. Instructor, or HoD desirable.
• Retired professionals may also apply (as per Govt. norms).
• Strong leadership, administrative and digital skills essential
Send your detailed CV with a cover letter to: premsg123@gmail.com
For details contact: 07799038566 / 09441129072
FATIMA I.T.I, Kazipet, Telangana-506004.

నూతన విజయ డెయిరీ ఏర్పాటుకు కృషి

హన్మకొండ చౌరస్తా: రూ.25 కోట్లతో నూతన విజయ డెయిరీ నిర్మాణం కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులందరం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిధులు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ ములుగురోడ్ సమీపంలోని విజయ డెయిరీ వరంగల్ యూనిట్‌లో శనివారం నూతనంగా రూపొందించిన పాలు, పెరుగు నూతన ప్యాకింగ్ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య, 'కుడా' చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి హాజరై కొత్త ప్యాకింగ్‌లను విడుదల చేశారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ విజయ డెయిరీ అంటేనే నమ్మకం అన్నారు. డెయిరీ జీఎంలు మల్లయ్య, మధుసూదన్‌రావు, రీజనల్ సేల్స్ మేనేజర్ ధన్‌రాజ్, డెయిరీ వరంగల్, జనగామ డిప్యూటీ డైరెక్టర్లు శ్రవణ్‌కుమార్, సత్యనారాయణ, జూనియర్ మేనేజర్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



పాలు, పెరుగు ప్యాకింగ్‌లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సారయ్య, డెయిరీ చైర్మన్ అమిత్‌రెడ్డి

ఏడు కిలోమీటర్ల దూరంగా...



అడవిలో నుంచి నడుచుకుంటూ వస్తున్న భక్తులు



మద్దులపల్లి వరకు నిలిచిన ట్రాఫిక్



ప్రైవేట్ డీసీఎంలో భక్తులను ఎక్కిస్తున్న పోలీసులు



బస్సుల కోసం ఎదురుచూస్తున్న భక్తులు

కాళేశ్వరం పుష్కరాల పార్కింగ్ పాయింట్ ఏర్పాటు

- అక్కడి నుంచి వచ్చేందుకు భక్తుల అవస్థలు
- వాహనాలను దారి మళ్లించినా నియంత్రణ కాని ట్రాఫిక్
- నేరుగా రంగంలోకి దిగిన ఎస్పీ..

భూపాలపల్లి అర్బన్: కాళేశ్వరం సర్వసతీనది పుష్కరాల నేపథ్యంలో శనివారం పదో రోజు భక్తుల వాహనాల సంఖ్య అధికంగా పెరిగింది. మహారాష్ట్ర వైపు నుంచి గోదావరిఖని, మంచిర్యాల భక్తుల సంఖ్య పెరగడంతో హనుమకొండ, కరీంనగర్, హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రైవేట్ వాహనాలను అన్నారం క్రాస్ నుంచి కాళేశ్వరానికి వన్ వేలో తరలించారు. ఉదయం 11 గంటల నుంచే సుమారు 15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో మద్దులపల్లి–పుసుకుపల్లి గ్రామాల మధ్య రెండు హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు. వాహనాల సంఖ్య పెరగడంతో నేరుగా ఎస్పీ కిరణ్‌ఖరే బైక్‌పై తిరుగుతూ కాళేశ్వరం నుంచి పుసుకుపల్లి, మద్దులపల్లి, అన్నారం మీదా అన్నారం క్రాస్ వరకు ట్రాఫిక్ రాకపోకలు, నియంత్రణను పరిశీలిస్తూ సిబ్బంది సూచనలు చేశారు. 7కిలో మీటర్ల దూరంగా అడవిలో హోల్డింగ్ పాయింట్ ఏర్పాటు చేయడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అక్కడి నుంచి త్రివేణి సంగమానికి నడుకుంటూ వెళ్లారు. భక్తులను ఇబ్బందులకు చూడలేక పోలీసులు అటువైపు నుంచి వస్తున్న ట్రావెల్స్ బస్సులు, వ్యాన్‌లను ఆపి ఎక్కించి పుష్కర ఘాట్‌కు తరలించారు.

ఆటోచార్జీ ఒక్కరికి రూ.100, భక్తుల మండిపాటు..

అడవిలో పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేయడంతో భక్తులు అంత దూరం నడవలేక ఆటోల్లో ప్రయాణించారు. ఆటో యజమానులు ఒక్కొక్కరి నుంచి చార్జీ రూ.100 వరకు వసూళ్లు చేశారు. దీంతో భక్తులు ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు.

రోజు వర్షంతో ఇబ్బందులు..

ప్రతీ రోజు కాళేశ్వరంలో వర్షం కురుస్తుండడంతో సరస్వతి ఘాట్ నుంచి ముక్తీశ్వర ఆలయం వరకు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలు పూర్తిగా బురదమయం కావడంతో వాహనాలు పార్క్ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులకు ట్రాఫిక్ నియంత్రణ సవాల్‌గా మారింది. పుష్కర ఘాట్ సమీపంలో పార్కింగ్ స్థలాలు వినియోగంలో లేకపోవడంతో అడవిలో హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేయకతప్ప లేదు.

తిరుగు ప్రయాణానికి భక్తుల అవస్థలు..
బస్సుల కోసం పడిగాపులు..

కాళేశ్వరం సరస్వతీనది పుష్కరాలకు పదో రోజు హాజరైన భక్తులు తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సుల లేక ఇబ్బందులు పడ్డారు. శనివారం వేల సంఖ్యలో తరలివచ్చారు. కాళేశ్వరానికి ఉదయం 6గంటల నుంచే రద్దీ పెరిగింది. తిరుగు ప్రయాణానికి కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్‌కు మధ్యాహ్నం 2గంటల నుంచే అధిక సంఖ్యలో చేరుకున్నారు. హనుమకొండ, భూపాలపల్లి, మంథని, గోదావరిఖని, మంచిర్యాల బస్సుల కోసం ఎదురుచుశారు. అదనపు టెంట్లు ఏర్పాటు చేయకపోవడంతో ఎండలోనే కూర్చుకున్నారు. బస్సులు కూడా తిరగలేని పరిస్థితి ఎదురైంది. భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, అందుకు తగిన ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పలుమార్లు అధికారులను ఆదేశించారు. అయినా ఆర్టీసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనట్లు కనిపిస్తోంది.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ For admission into D.pharmacy (2 years course, eligibility inter M.P.C, or Bi.P.C, or OPEN INTER) and for online classes. 98494 51681 [SCA 25004100]

REAL ESTATE
PLOT FOR SALE
■ నర్సంపేట రోడ్‌కి 8 KM దూరంలో లక్ష్మీపురంలో కాడకనాథ్ ఫామ్‌లో 120గ॥ 6 లక్షలు. కొన్నవారికి ప్రతి నెల ఆదాయం 6 వేలు, 100 నెలలు ఇవ్వబడును. 2 లక్షల డౌన్ పేమెంట్‌తో వాయిదాలలో ప్లాట్. 9110773550 [WA-7564]

LAND FOR SALE
■ భూములు & ప్లాట్లు కొనబడును. హైదరాబాద్‌లోని మహేశ్వరం, మన్‌సాన్‌పల్లి, పులిమామిడి, తుక్కుగూడ, నాగారం, దుబ్బచర్ల, శ్రీశైలం హైవే. 9966521191 [SCA25004154]

PROPERTY FOR SALE
■ Commercial Main Road G+2 BUILDING East Facing 133 Sq.Yards, Earning 50K Rents is for Sale. Pochamma Maidan. C/W 9121591103. [HA-11809]

SERVICES
■ హౌస్, ప్లాట్, వ్యవసాయ భూములు మార్టిగేజ్ చేసుకొని అమౌంట్ ఇప్పించబడును. సిబిల్ అవసరం లేదు. సెల్: 7842279342. [WA-7566]
■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. 9389214214 [H-783416]

సిరి అసోసియేట్స్
■ హౌస్, మార్టిగేజ్, పర్సనల్, ఓపెన్ ప్లాట్స్, రేకుల & గూన పెంకు ఇళ్లపై సిబిల్ లేకున్నా రుణాలు ఇప్పించబడును. సెల్: 9666142226. [SCA25003998]

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
■ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో మిషన్ ద్వారా మీ సెప్టిక్ ట్యాంక్స్ క్లీన్ చేయబడును DS Rao. Cell: 9849145043. [SCA25003894]

BUSINESS SERVICES
■ ఒక చిన్న పెట్టుబడితో ఒక మంచి అవకాశం నెలకు మీరు 30K - 1 లక్ష రూ॥ సంపాదించవచ్చు. మీ వాట్సప్ స్టేటస్ Use చేసుకొని. 6302280020 [SCA25004202]
■ ITR / Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్‌లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకి కాల్ చేయండి: 7406393937 [HA-462]

WANTED
■ PROs needed for Getting Candidates for Computer Institute in Hanamkonda should do Admissions and Explain about Courses. Freshers can also apply. Send Resumes to hr@megainformatics.com and Whatsapp: 085230 92239. [SCA25003965]
■ Wanted Computer Operator to Work in Stone Crusher at Chilpur Gutta (V&M), Stn.Ghanpur. Cont: 9642002215. [WA-7565]
■ Computer Operator needed in Degree College, should have good English, MS Office and typing Skills. Freshers can apply. Send Resume to abap4sandeep@gmail.com [SCA25003723]
■ SBI లైఫ్ ఇన్సూరెన్స్, నర్సంపేట : డెవలప్మెంట్ మేనేజర్స్, బిజినెస్ అసోసియేట్/లీడర్స్, ఏజెంట్స్ నియామకాలు. శాలరీ : 25,000 to 30,000. సెల్ : 77999 32300. [M-13490]
■ Wanted Male only Senior Accountant, Civil Engineer and Marketing Executives, Min 2 to 4 yrs Exp. Cont: Sai Manikanta Infra Projects. Drop your Resume only on Whatsapp No: 7330891166, 7670956668. [WA-14783]
■ Interested Candidates (including retired bank staff) may apply to work in Bhadradri Co-operative Urban Bank Ltd., Khammam. For details refer website www.bhadradribank.com, Last Date: 31-05-2025. Contact No. 96033 66343. [MH-13471]
■ త్రివేణి హోటల్ హైదరాబాద్‌లో ... Ph: 9640400073, 9160900024 [SCA25004117]

WANTED
మార్కెటింగ్ చేయుటకు సభ్యులు కావాలెను.
FORTUNER CAR, 5 CRORES, VILLA, 5 YEARS TIME.
Ph: 9849675068

■ Walkin interview for 10th class, Intermediate, Graduates, Mechanics for gated community near Miyapur, Hyderabad. Ph 7989896938 [HA-11861]
■ మా నూతన హోటల్ నందు పని చేయుటకు టిఫిన్ మరియు మీల్స్ చేయడానికి మాస్టర్స్ కావలెను. జీతం + వసతి ఇవ్వబడును. 9059634274, 9908634274. [HA-225251]
■ Wanted for Xerox & Computer work (2) (M/F) 10th/Inter- Below 30 yrs, Slry:13000 + Xpress Travels, Ph: 8143089949, Madhapur, Hyd. [SCA25004165]
■ Hanamkonda Hotelలో పని చేయుటకు వర్కర్స్ M/F కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నం: 9848073605 [HA-11879]

మీ చిన్నారి పుట్టినరోజు శుభాకాంక్షలను ఇప్పుడు సాక్షి ద్వారా తెలియజేయండి కేవలం రూ.500/- మాత్రమే

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
వరంగల్ : 9705748198
నర్సంపేట : 9553955722
జనగామ : 9951602871
మహబూబాబాద్ : 9010144453
పరకాల : 9010299096
జయశంకర్ భూపాలపల్లి : 9705748198

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే ...

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/- రూ. అదనపు లైను 60/- రూ. మాత్రమే 5% GST అదనము

భిక్షాటన చేసే మహిళ ప్రసవం

- తల్లీబిడ్డను క్షేమంగా ఆస్పత్రిలో చేర్పించిన 108 సిబ్బంది

హన్మకొండ అర్బన్ : భిక్షాటన చేస్తూ జీవనం గడుపుతున్న మహిళకు పురిటినొప్పులు రావడంతో 108 సిబ్బంది సుఖ ప్రసవం చేశారు. నగరంలోని కొత్తూరు జెండా దగ్గర భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ మహిళ శనివారం రాత్రి పురిటినొప్పులతో రోడ్డుపైకి వచ్చి కేకలు వేయగా చుట్టుపక్కల వారు చూసి 108కి కాల్ చేశారు. వెంటనే 108 సిబ్బంది స్పందించి ఘటన స్థలానికి వెళ్లారు. ఆమెకు సుఖప్రసవం చేయగా ఆడశిశువు జన్మించింది. అనంతరం తల్లీబిడ్డను హనుమకొండలోని జీఎంహెచ్‌లో చేర్పించినట్లు ఈఎంటీ చైతన్య, పైలెట్ అశోక్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం ఇద్దరు సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు. కాగా, ఆ మహిళకు ఇది రెండో కాన్పు.



108 అంబులెన్స్‌లో ఆడశిశువుతో ఈఎంటీ చైతన్య

మూడు రోజులుగా నిరీక్షణ..

- రాకేశ్ మృతదేహం కోసం పడిగాపులు
- కుటుంబ సభ్యుల ఆందోళన

హసన్‌పర్తి: ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన బూర రాకేశ్ మృతదేహం కోసం కుటుంబసభ్యులు నిరీక్షిస్తున్నారు. తన కుమారుడి మృతదేహం అప్పగించాలని మృతుడి తండ్రి బాబు ఛత్తీస్‌గఢ్ అధికారులను వేడుకుంటుండగా, కుమారుడి పార్థివదేహం ఎప్పుడూ ఇంటికి చేరుతోందోనని తల్లి ఎదురుచూస్తోంది. ఎన్‌కౌంటర్‌లో రాకేశ్ మృతి చెందారని మూడు రోజుల క్రితమే అధికారులు చింతగట్టులోని మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. దీంతో తండ్రి బాబుతో పాటు మరో కొంతమంది గురువారం ఛత్తీస్‌గఢ్ బయలుదేరారు. అదేరోజు రాత్రే మృతదేహం అప్పగిస్తారని భావించారు. అయితే ఆ రోజు అర్ధరాత్రి వరకూ వేచి చూసినా మృతదేహం అప్పగించలేదని కుటుంబీకులు పేర్కొన్నారు. మృతదేహం అప్పగించడానికి సంతకాలు చేయించుకున్నారు. అయినా శనివారం రాత్రి వరకూ మృతదేహం ఇవ్వలేదని చెప్పారు. దీంతో మూడు రోజులుగా మృతదేహం కోసం పడిగాపులు కాస్తున్నట్లు చెప్పారు. అధికారులు కనీసం కూడా పట్టించుకోవడం లేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఐదుగురి పార్థివదేహాలు మార్చురీలోనే ఉన్నట్లు తెలిపారు.

పాలిసెట్ ఫలితాలు విడుదల



కార్తికేయ రిషి చంద్రజ మీనాక్షి రశ్మిక శ్రీవల్లిక

విద్యారణ్యపురి: తెలంగాణలో పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిసెట్–25 ప్రవేశ పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. హనుమకొండ జిల్లాలో పాలిటెక్నిక్ ఎంపీసీ స్ట్రీమ్‌లో బాలురు 3,374 మంది పాలిసెట్‌కు హాజరుకాగా.. వారిలో 2,742 మంది (81.27 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్ తెలిపారు. బాలికలు 2,875 మంది పాలిసెట్‌కు హాజరుకాగా.. వారిలో 2,478 మంది (86.19 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు అయన తెలిపారు. వరంగల్ జిల్లాలో బాలురు, బాలికలు కలిపి 481 మందికి 428 మంది (88.90 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ములుగు జిల్లాలో బాలురు, బాలికలు కలిపి మొత్తం 668 మందికి 551 మంది(82.49శాతం) ఉత్తీర్ణత సాధించారు. మహబూబాబాద్ జిల్లాలో 1,554 మంది అభ్యర్థులకు 1,331 మంది (85.65శాతం) ఉత్తీర్ణత సాధించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 824 మంది అభ్యర్థుకు 683 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత (82.89 శాతం) సాధించారు. జనగామ జిల్లాలో 1,343 మంది అభ్యర్థులకు 1,070 మంది (79.67శాతం) ఉత్తీర్ణత సాధించారు.

హనుమకొండ జిల్లాలో టాప్ ముగ్గురు ర్యాంకర్లు వీరే..

హనుమకొండ జిల్లాలో జిల్లా స్థాయి పాలిసెట్ ఎంపీసీ స్ట్రీమ్‌లో ర్యాంకర్లుగా ఫోర్ట్ వరంగల్ వెస్ట్ ఎం.నిచాల్ కార్తికేయ (66వ ర్యాంకు) సాధించారు. హనుమకొండలోని వడ్డేపల్లిలో ఎన్‌జీఓస్ కాలనీలో జి.రిషి 69వ ర్యాంకు సాధించారు. హనుమకొండలోని విద్యానగర్‌కు చెందిన కందికొండ చంద్రజ 73వ ర్యాంకు సాధించారు.

వరంగల్ జిల్లాలో..

వరంగల్ జిల్లాలో జిల్లా స్థాయి టాప్ మూడు ర్యాంకర్లలో శంభుని పేటకు చెందిన వల్లు మీనాక్షి 73వ ర్యాంకు, పాపయ్యపేట చమన్‌కు చెందిన సందీలా రశ్మిక 75వ ర్యాంకు, కరీమాబాద్‌కు చెందిన గాండ్ల శ్రీవల్లిక 164వ ర్యాంకు సాధించారు.

సమగ్ర కీటక నివారణపై కేవీకేలో శిక్షణ

మామునూరు: మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ములుగు జిల్లాకు చెందిన ఫర్టిలైజర్ డీలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులకు ఖరీఫ్ పంటల్లో సమగ్ర కీటక వ్యాధి నివారణ (ఐపీడీఎం)పై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న ముఖ్యఅతిథిగా హాజరై ఐపీడీఎం సిద్ధాంతాలు, పద్ధతులు, రసాయనాల చట్టాలు, నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం మల్చింగ్ యూనిట్ ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. అక్కడ కూరగాయల పంటల్లో ప్రధాన కీటకాలు, వ్యాధులను గుర్తించడం, వాటి నిర్వహణ పద్ధతుల గురించి వివరించారు. జె.సాయి కిరణ్ అజొల్లా తయారీ, పశువులకు ఇచ్చే ఆహార నియమాలు, అనువైన మేత గురించి కేవీకేలోని డెమో యూనిట్లలో వివరించగా.. డాక్టర్ గణేశ్ చేపల పెంపకం, వాటి నీటి, ఆహారం, ఆరోగ్య నిర్వహణ గురించి వివరించారు. కార్యక్రమంలో డీలర్లు, ఏఈఓలు పాల్గొన్నారు.



కేవీకేలో శాస్త్రవేత్తలతో కలిసి బెండ తోటను పరిశీలిస్తున్న డీలర్లు, ఏఈఓలు